క్లుప్తంగా

వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి



పొన్నూరు: మండలంలోని మాచవరం, ములుకుదురు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో ఆర్. వెంకటేశ్వరరావు పాల్గొని పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి నాట్లు వేసే క్రమంలో కొన్ని మెలకువలు పాటించాలని, ముఖ్యంగా వరి నారు కొసలు తుంచి నాటుకోవాలని సూచించారు. రైతులు యూరియా, డీఏపీ కోసం రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, మార్కెట్ యార్డ్‌లో సంప్రదించాలన్నారు. వ్యవసాయ సిబ్బంది ఎస్.సురేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



పొన్నూరు: డాక్టర్ నల్లమోతు రవీంద్రనాథ్ ఠాగూర్ ఐదో వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రవి హాస్పిటల్‌లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొని రవీంద్రనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శిబిరంలో పట్టణ ప్రజలు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, డాక్టర్ నల్లమోతు కిరీట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూడు చక్రాల సైకిల్ అందజేత



గుంటూరు రూరల్: మండలంలోని ఏటుకూరు బైపాస్ రోడ్డులో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహానేత వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ మాతృమూర్తి బలసాని మణెమ్మ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం వట్టిచెరుకూరు మండలం కోవెలమూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడు దేసబోయిన శివ ప్రసాద్‌రావుకు ఆమె మూడు చక్రాల సైకిల్‌ను అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి



చేబ్రోలు: ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరావు అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని యూటీఎఫ్ కార్యాలయంలో ముంగళవారం మండల ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని దీంతో విద్యాబోధనకు సమయం హరించుకుపోతుందన్నారు. 13న జరిగే మధ్యంతర కౌన్సిల్‌లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు. యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధించడం సాధ్యం

పెదకాకాని: ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.రమణ అన్నారు. ఆశా డే సందర్భంగా పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు రమణ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతోనే ఆశ వర్కర్ల వేతనాలు పెంపు సాధ్యపడిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రాట్యూటీ చెల్లింపుకు ఆమోదించిన విషయాన్ని, దాని నిబంధనలను వివరించారు. అలానే ఈ ఆశ యాప్ ద్వారా ఆశ వర్కర్ల హాజరు నమోదు చేసుకోవచ్చని ప్రత్యేకంగా రికార్డులు నిర్వహించాల్సిన అవసరం లేదని ఈ మేరకు జిల్లా వైద్యాధికారి ఆదేశించినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా ఆశా వర్కర్లు నడుచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే యూనియన్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కొత్త ఫోన్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అనంతరం పీహెచ్‌సీ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా టీ సీతారామ, ప్రధాన కార్యదర్శి కుసుమకుమారి, ఉపాధ్యక్షులు కీర్తి, సహాయ కార్యదర్శి నాగలక్ష్మి, తదితరులను ఎన్నుకున్నారు.



పెదకాకానిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబటి మురళీకృష్ణ, తదితరులు



ప్రత్తిపాడులో అన్నదానం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



పుల్లడిగుంటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



పొన్నూరు పట్టణంలోని అన్నదానంలో అంబటి మురళీకృష్ణ

జన హృదయ నేత డాక్టర్ వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ
- నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- మహానేతను స్మరించుకున్న ప్రజలు
- మహానేత విగ్రహాలకు క్షీరాభిషేకాలు
- పలుచోట్ల అన్నదానాలు, రోగులకు పండ్లు పంపిణీ

పొన్నూరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రజలు ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. జోహార్.. వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబటి మురళీకృష్ణ మహానేత వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదానాలు చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్లోని వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు అంబటి మురళీకృష్ణ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, పేదలకు ఇళ్లు, భూ పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర చరిత్రలో నిలిచిపోయే పథకాలు అమలు చేసి ప్రజల మదిలో వైఎస్సార్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఉచిత విద్యుత్, జలయజ్ఞం అమలు చేసి రైతు ఆత్మహత్యలు లేకుండా చేసిన మహనీయుడని, ముస్లిం మైనార్టీల అభివృద్ధికి 4 శాతం రిజర్వేషన్ అమలు చేశారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజల కోసం పనిచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, వైస్ ఎంపీపీ అంబటి రాఘవయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, అధికార ప్రతినిధి ఎండేటి వెంకట సుబ్బయ్య, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు చుండూరు వీరయ్య, ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు రవీంద్రబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి అమిరినేని సాంబశివరావు, నాయకులు షేక్ నాజర్, ఆర్.ఆదిశేషు, వట్టిప్రోలు రంగారావు, వాసు, షేక్ షర్మిల, మండ్రు అనిత, లంకపోతు పిచ్చిరెడ్డి, గేరా సంజీవ్, వెల్లలూరు సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు, పొన్నూరు మండల అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు మరియారాణి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు రుద్రపాటి నాగేశ్వరరావు, ప్రచార విభాగం అధ్యక్షుడు తురిమెళ్ల రాజశేఖర్, బూత్ కమిటీ ఇన్‌చార్జి అమిరినేని రామారావు, మండల ఐటీ విభాగం టి.క్రాంతి, ప్రధాన కార్యదర్శులు తుపాకుల గోవర్ధన్, షేక్ షరీఫ్, కార్యదర్శులు లంకపోతు శివరామరెడ్డి, మారెబోయిన రమాదేవి, సభ్యులు మారుపూడి రమణ, కె.నాగమల్లేశ్వరరావు, ఖగ్గా వేమారావు, బుద్ధ వీరయ్య, దేవరపల్లి విజయ్ కుమార్, కొండమూది నవకుమార్, సుఖవాసి సురేష్, కంచర్ల కిరణ్, కొత్తపల్లి శ్రీనివాస్, మద్ది ఉమామహేశ్వరరావు, కర్లపూడి ఎలీషా, ఈమని సంతోషరావు, మిరియాల సాంబశివరావు, ముకిరి ఈసు, అడపా రామకోటేశ్వరరావు, ఇమ్మిడిశెట్టి రాజ్యలక్ష్మి, కొండా శంకర్, ఉయ్యూరు సురేంద్రరెడ్డి, చేబ్రోలు నాగరాజు, దండమూడి జేమ్స్, ముద్రబోయిన శ్రీనివాసరావు, సాకెళ్ల శివ వెంకట ప్రసాద్, షేక్ అమీర్ జాని, ప్రకాష్, కర్లపూడి శ్యాం, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అంబటి మురళీకృష్ణ, నాయకులు



ప్రత్తిపాడు శాలివాహన బజారులోని వైఎస్సార్ విగ్రహం వద్ద...



చల్లావారిపాలెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ఇంటూరి పద్మావతి తదితరులు

ఏఎన్‌యూలో...



పెదకాకాని(ఏఎన్‌యు): పేద వారి హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రతిరూపం ఉంటుందని విద్యార్థి సంఘం నాయకుడు పంతగాని రమేష్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. పేద విద్యార్థుల ఉన్నతికి మహానేత ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టాడని గుర్తు చేసుకున్నారు. ముందుగా మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంచిపెట్టారు. విశ్వవిద్యాలయం విద్యార్థులు పంతగాని చంద్, కే ఆనంద్, గోపీకృష్ణ యాదవ్, వెంకటేష్, శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



వెంగళాయపాలెంలో అన్నదానంలో మాజీ జెడ్పీటీసీ కొలకలూరి కోటేశ్వరరావు తదితరులు



ఏటుకూరు బైపాస్‌రోడ్డులోని నియోజకవర్గం కార్యాలయం వద్ద అన్నదానం



మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర నాయకుడు పురుషోత్తం తదితరులు

వాడవాడలా వైఎస్సార్‌కు నివాళులు

గుంటూరు రూరల్: పేదల పెన్నిది, మహానేత వైఎస్సార్ ప్రతి పేదవాని గుండెలో నేటికి జీవించే ఉన్నారని రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతిఅంజిరెడ్డి తెలిపారు. మంగళవారం చల్లావారిపాలెం, నల్లపాడు, వెంగళాయపాలెం, మల్లవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహానేత వర్ధంతి కార్యక్రమాల్లో ఎంపీపీ పాల్గొన్నారు. మహానేత విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం, అల్పాహార కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. నగరాలులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి కుమ్మర, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, పెదపలకలూరు గ్రామంలో గ్రామ పార్టీ నాయకులు జానీ ఆధ్వర్యంలో, జొన్నలగడ్డ గ్రామంలో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు మురళి, గణేష్, వెంకటరామయ్య, వీరయ్య, నూనె వెంకటకోటిరెడ్డి, వెంకటరెడ్డి, మహబూబ్‌బాషా, చెన్నయ్య, వంగా నవీన్ రెడ్డి, వంగా సీతారామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొండా కోటిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వెంగళాయపాలెం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ కొకలకలూరి కోటేశ్వరరావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్లవరం గ్రామంలో దగ్గుల మల్లిఖార్జునరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టి.ఉషారాణి, చింతలపూడి హరినాద్‌రెడ్డి, కోటిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకుమానులో...

కాకుమాను: మండలంలోని గ్రామాలలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని పార్టీ శ్రేణులు నిర్వహించారు. మండల కేంద్రం కాకుమానులో పార్టీ జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ ఆధ్వర్యంలో, మండలంలోని గార్లపాడులో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మాలపాటి రవికుమార్, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమ్మూరులో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ గేరా పున్నారావు, మండల మైనార్టీ కన్వీనర్ పొన్నూరు షేక్ కరీముల్లా, కాకుమాను ఎస్సీ కాలనీలో మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్ ఆధ్వర్యంలో మహానేత వర్ధంతిని నిర్వహించారు. బీకే పాలెంలో కొత్త అమేష్, హైమారావు, కాకుమాను బీసీ కాలనీలో ఎంపీటీసీ సభ్యుడు కానుగుల పరమేశ్వరరావు ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి నివాళులర్పించారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్సార్

గుంటూరు రూరల్: పేదల పెన్నిధి, పేదల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయుడు, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ మాతృమూర్తి బలసాని మణెమ్మ, తనయుడు కౌశిక్‌కిరణ్‌లు అన్నారు. మంగళవారం ఏటుకూరు బైపాస్‌లోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదేశాల మేరకు మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకోసం కృషి చేసిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వెంగళాయపాలెం గ్రామంలో...

ప్రతి మనిషి గుండెల్లో జీవించే ఉన్న మహానాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అని ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ మాతృమూర్తి మణెమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని వెంగళాయపాలెం గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, వంటి సంక్షేమ పథకాలతో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బలసాని మణెమ్మ, పార్టీ నాయకులు

గుండె గుండెలో వైఎస్సార్

- గ్రామగ్రామాన ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- వాడవాడలా వెల్లువెత్తిన అభిమానం

ప్రత్తిపాడు: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి నియోజకవర్గ ప్రజలు ఘన నివాళి అర్పించారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. జోహార్ వైఎస్సార్.. అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

- నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులోని పాత మల్లాయపాలెం కూడలిలో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి, శాలివాహన బజారులోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ తనయుడు బలసాని కౌశిక్‌కిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగిరెడ్డి పరమారెడ్డి, ఆంజనేయులు, బాపతు వెంకటరమణ, దారం అశోక్, పిల్లి మేరి తదితరులు పాల్గొన్నారు.
- వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట మెయిన్ రోడ్డులో మైనారిటీ సెల్ అధ్యక్షుడు నూరుల్లా ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కుర్నూతల సర్పంచ్ యర్రాకుల గోపాలకృష్ణ, పార్టీ నాయకులు బుర్రి ప్రకాష్, ఏలేశ్వరం శివప్రసాద్, వెంకటేశ్వర్లు, షేక్ సలాం, నన్నేసా, తిలక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్సార్

చేబ్రోలు: ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజలకు అందజేసిన మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వైఎస్సార్‌సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మహానేత వర్ధంతి కార్యక్రమాలు మంగళవారం చేబ్రోలు మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం చేబ్రోలులోని పాతపోలీసు స్టేషన్ సెంటర్‌లో, మంచాల రామమందిరం సెంటర్‌లో నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నారాకోడూరు యాదవపాలెంలో పాల్గొని మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ రైతాంగ సంక్షేమానికి కృషి చేశారన్నారు. తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన పెదకాకాని ఎంపీపీని తప్పుడు కేసులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ల శ్రీరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీ పసుపులేటి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, అల్లం వెంకట్రామయ్య, చుక్కా నాగబాబు, పి కోటేశ్వరావు, వై మమత, చింతాల్‌బాబు, ఇంటూరి జయపాల్‌రెడ్డి, కూరాకుల ముత్యమేశ్వరరావు, వెలగా కృష్ణ, నాగబాబు, కోటేశ్వరావు, దాసరి దానమ్మ, రత్న రాజు, అన్నదాసు సుబ్బారావు, గణిపిశెట్టి అంకమ్మరావు, వెంకట సుబ్బయ్య, అశోక్, మణికంఠ, నాగరాజు, ఢిల్లీ పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో మహానేత వైఎస్సార్ వర్ధంతిని స్థానిక పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.



చేబ్రోలు మండలం నారాకోడూరు యాదవపాలెంలో...



అల్పాహారంను పంపిణీ చేస్తున్న అంబటి మురళీకృష్ణ

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ

గుంటూరు రూరల్: క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ అని, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, సేవాదృక్పథం, దేశభక్తి అలవడతాయని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ డాక్టర్ టి.సంధ్య తెలిపారు. మంగళవారం గోరంట్ల గ్రామంలోని కళాశాలలో ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ పీఐ స్టాఫ్ సుబేదార్ షేక్ ఇమాం మాట్లాడుతూ ఎన్‌సీసీ క్రమశిక్షణతో నేర్చుకుని ఏ, బీ, సీ సర్టిఫికెట్లను ఉత్తమ మార్కులతో సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ కొలువులు, ఆర్మీలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ కె.సుస్మిత, జి.బాలశౌరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

